www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 13 | అక్టోబర్ | 2025 పేజీలు : 7

## ఆలయ నిర్మాణంతో ఖమ్మంకు ఆధ్యాత్మిక శోభ


కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

2 లో

# క్వారీ దక్కితే కోట్లే..!

- కాసులు కురిపిస్తున్న ఇసుక
- దందాల గుప్పెట్లో అధికారులు
- వ్యాపారులంతా బడాబాబులే
- పేరుకే గిరిజన సొసైటీలు
- దళారులదే రాజ్యం









**వట్టిగా పారబోసే దినుసు ఇసుక కూడా పిరమైంది. ఆ పిరమైన ఇసుకే ఇప్పుడు కొందరికి కొట్లు కురిపిస్తుంది. రాష్ట్రంలోనే అత్యంత లాభసాటి వ్యాపారంగా ఇసుక మారింది.** నీటి జాడల వైపు తెల్ల కొంగలు పరుగులెత్తినట్లు ఇప్పుడు బడాబాబులంతా ఇసుక ర్యాంపుల వైపు పరుగులు పెడుతున్నారు. ఒక్క క్వారీ దక్కితే కోట్లు వెనకేసుకున్నట్లే. రాజకీయ నాయకులు ఈ క్వారీల మీద ఆధిపత్యానికి పోటీ పడుతున్నారు. ఇదే క్రమంలో గిరిజన సొసైటీలు పేరుకు మాత్రమే మిగిలి చేష్టలూడిగి చూస్తుండి పోతున్నాయి. దళారులు చెలరేగిపోతున్నారు. ఈ కోట్ల రూపాయల లాభార్జన వెనుక అధికారుల సహకారం ఎనలేనిది. ఏజెన్సీలో ఇసుక క్వారీల ప్రాంతంలో రెండేళ్ళు ఉద్యోగం చేస్తే జీవితంలో స్థిరపడినట్లేనన్న భావన ఇప్పుడు బలంగా నాటుకుంది. ఈ కోట్లకు పడగలెత్తిన ఇసుక వ్యాపారం మాటున జరుగుతున్న అక్రమాలు అన్నీ ఇన్నీ కావు. వీటిని నియంత్రించేది ఎవరో....? -ప్రజాపక్షం/ఖమ్మం

2 లో

# అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ఎజెండా



- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఏదులాపురంమున్సిపాలిటీలో కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టితో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా చిన్న వెంకటగిరి నుంచి ఖమ్మంకోదాడ ఆర్అండ్‌బిరోడ్డు వయా జిప్లస్2 కాలనీవరకు ప్రతిపాదించిన బీటీరోడ్డు నిర్మాణనులకు కోటి71లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా దీవెనలతో

మిగతా 2లో..

# డిసిసి పీఠం దక్కేదెవరికో..?



-తనకు ఇవ్వాలంటూ 'నూతి' దరఖాస్తు
- నూతి వెంట రాందాస్ నాయక్, కొండబాల, పువ్వాళ్ల, జావిద్

ప్రజాపక్షం/ ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ ఖమ్మంజిల్లా అధ్యక్ష పీఠం ఎవరికి దక్కనుందనే దానిపై చర్చోప చర్చలు సాగుతున్నాయి. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. జిల్లా అధ్యక్ష పదవిని ప్రజాస్వామిక పద్దతుల్లో ఎంపిక చేయబడుతుందని ఇందుకు సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చునని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధ్యక్ష పీఠం కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు ఉండగా ఖమ్మం జిల్లాలోని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వర్గానికి చెందిన నూతి సత్యనారాయణకు దక్కే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతుంది. ఏఐసిసి పరిశీలకుడు మహేందర్‌కు జిల్లా అధ్యక్ష పదవికి సంబంధించిన నామినేషన్ పత్రాలను నూతి సత్యనారాయణ అందిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన భట్టి వర్గీయులంతా హాజరు కావడం విశేషం. వైరా శాసన సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్, మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

మిగతా 2లో..

# క్వారీ దక్కితే కోట్లే..!



ప్రజాపక్షం/ ఖమ్మం : ఇసుక వ్యాపారం ఇప్పుడు కోట్లను తెచ్చిపెడుతుంది. ఒక ప్పుడు ఇసుక గురించి పట్టించుకున్న వారు లేరు. రెండు దశాబ్దాలుగా రాష్ట్రం లోనే అతి పెద్ద వ్యాపారంగా ఇసుక మారి పోయింది. గోదావరి పరివాహక ప్రాంతంతో పాటు అనేక నదులు, ఏరుల వద్ద ఇసుక లభ్యతను బట్టి క్వారీలను ఏర్పాటు చేశారు. ఏజెన్సీలోనైతే ఇసుక క్వారీలను గిరిజన సొసైటీలకు అప్పగిం చారు. మైదాన ప్రాంతంలో దండుకున్న వాడికి దండుకున్నంతా ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుండడంతో రాజ కీయ నాయకులు మొదలు హైదరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి ఇసుక వ్యాపారంపై కన్నేశారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ రాష్ట్రంలోని వివిధ నదుల్లో ఇసుక లభ్యతను గుర్తించి అక్కడ ఇసుక తరలింపుకు అనుమతినిస్తుంది. ఎన్ని క్యూబిక్ మీటర్ల ఇసుక లభ్యత ఉంది. ఒక్కో క్యూబిక్ మీటర్ ఖరీదు ఎంత అనే విషయాన్ని కూడా ఖనిజాభివృద్ధి సంస్థ నిర్ణయిస్తుంది. ఇసుక అవసరమైనటువంటి వారు ఖనిజాభివృద్ధి సంస్థ నుంచి ఆన్‌లైన్ ద్వారా తమకు కావాల్సిన ఇసుకకు సంబంధించి నగదు చెల్లించి రశీదు పొందవచ్చు. ఏ క్వారీ నుంచి ఇసుక కోరుకుంటున్నారో ఆ క్వారీ ద్వారా ఇసుక తరలించుకో వచ్చు. ఇక్కడే ఒక పెద్ద అక్రమం చోటు చేసుకుంటుంది. ట్రాక్టర్‌కు ఇన్ని క్యూబిక్ మీటర్లు, లారీ స్థాయిని బట్టి ఎన్ని క్యూబిక్ మీటర్లు తరలించ వచ్చో అంతకు అనుమతి ఇవ్వాల్సి ఉంది. కాని అనుమతి తీసుకున్న దాని కంటే ఎక్కువ ఇసుకను తరలించుకుపోతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి భారీ నష్టం వస్తుండగా క్వారీ నిర్వహకులకు మాత్రం భారీ లాభాలను తెచ్చిపెడుతుంది. ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులు ఈ భారీ అక్రమం గురించి తెలిసినా ఆవైపు కన్నెత్తి చూడడం లేదు. కొన్ని చోట్ల నకిలీ డిడిలతో ఇసుకను తరలించుకుపోతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. అధికార యంత్రాంగానికి యధాశక్తి ముట్టజెప్పుతుం డడంతో యధాశక్తి సహకరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి.

**పేరుకే గిరిజన సొసైటీలు...**

ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక రీచ్‌లను గిరిజన సొసైటీలకు అప్పగిస్తున్నారు. కానీ ఇది కేవలం పేపర్ మీద జరిగే చర్య మాత్రమే. వ్యాపారం చేసేదంతా గిరిజనేతరులు, గిరిజనులలో కోట్లకు పడగలెత్తిన వారే. గడిచిన ఐదారేం డ్లలో ఇసుక రీచ్‌ల ద్వారా కోట్లకు పడ గలెత్తారంటే ఇసుక వ్యాపారం ఏ స్థాయిలో లాభాలు కురిపిస్తుందో అవగతమవుతుంది. కొంత మంది ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తుంటే మరి కొంత మంది ఏజెన్సీ చట్టాల మాటున దోచుకుంటున్నారు. మొత్తంగా గిరిజన సొసైటీలకు, గిరిజన ప్రజలకు ఒరిగింది ఏమి లేదు.

**రాజకీయ నాయకుల కన్ను...**

ఇప్పుడు ఇసుక వ్యాపారంపై రాజకీయ నాయకులు , బడా వ్యాపారుల కన్నుపడింది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉంటున్నారు. వారి అనుచరులకు ఇసుక క్వారీలను అప్పగించడమో లేదా క్వారీలపై తమ అనుచరుల పెత్తనానికో పట్టుబ డుతున్నారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. రాజకీయ నాయకుల ప్రోద్బలంతోనే ఇసుక క్వారీలలో అక్రమాలు జరు గుతున్నాయని తద్వారా ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పడుతున్నా యన్న ఆరోపణలు వినవస్తున్నాయి. రక్తం మరిగిన పులిలా కొందరు ఇసుక లాభాలకు అలవాటు పడి దందాలు చేయడం, బెదిరింపులకు పాల్పడటం అవసరమైతే ఏ స్థాయికి వెళ్లేందుకైనా వెనుకాడడం లేదన్న ప్రచారం జరుగుతుంది. ప్రభుత్వమే ఇసుక వ్యాపారాన్ని నిర్వ హిస్తున్నా అక్రమార్కులకు కోట్ల రూపాయలు పోగుపడుతున్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించుకోవచ్చు. అటు గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల సొసైటీలకు దక్కుతున్నది ఏమి లేదు. ఇక్కడ, అక్కడ ఎక్కడైనా అంతా దళారులదే. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ వ్యాపారులపైన దృష్టి సారించాల్సి ఉంది. మొత్తం ఇసుక వ్యాపారానికి సంబంధించి ప్రత్యామ్నాయ పద్ధతిని ఆలోచించకపోతే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ఎజెండా



(మొదటిపేజీ తరువాయి)

ఏర్పడ్డ ఇందిరమ్మ ప్రభుత్వం హయాంలో ఏదులాపురంమున్సిపాలిటీప రిధిలో కోటి53లక్షలతో అంతర్గత సిసిరోడ్లు, 2కోట్ల65లక్షల రూపాయ తలో మినీ స్టేడియం నిర్మిస్తున్నామన్నారు. అలాగే మంచి నీటి సరఫరా కోసం సుమారు 10లక్షల రూపాయల ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. గడిచిన 21నెలల్లో ఈ పరిధిలో 12కోట్ల47లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. గత ప్రభుత్వం ఆర్థికంగా నష్టం చేసి భారీగా అప్పులు చేసినప్పటికీ, సాకులు చెప్పకుండా ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గడి చిన ప్రభుత్వ హయాంలో రెండు పడకల గదుల ఇండ్ల పేరిట ప్రజల చిరకాల కోరికను విస్మరించని అన్నారు. మన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3వేల500 వందల చొప్పున మొత్తం 4లక్షల50వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. మొదటివిడతలోని ఈ పరిధిలో 80ఇందిరమ్మ ఇండ్లు అందిచామన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే 200యూనిట్లు ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు, రేషన్‌కార్డులు, సన్న బియ్యం వంటి గొప్ప కార్య క్రమాలను చేశామన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ అయ్యిందన్నారు. అనంతరం అక్కడే గతంలో చేపట్టి, నిర్మాణంపూర్తి కా నీ ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. కావాల్సిన నిర్మాణ పనులు పూర్తి చేసి పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ భైరు హరినాథ్ బాబు, ఆర్డీఓ నర్సింహారావు, పాలేరునియోజకవర్గ ప్రత్యేకాధికారి రమే ష్, ఇఎంసి కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర టిపిసిసి ప్రచారకమిటీ కన్వీనర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, జిల్లా నాయకులు మద్ది మల్లా రెడ్డి, అంబటి సుబ్బారావు, తమ్మినేని నవీన్, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, నాయకులు కందుకూరి వెంకటనారాయణ పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు పొంగులేటి ఆర్థికసాయం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం ను పార్టీ నాయకులు అందించారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా కొత్తకొత్తూరు మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ మాట్లాడారు. మృతుల కుటుంబాలకు మంత్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆదేశాల మేరకు ఆర్థిక .సహాయం ను అందించినట్లు తెలిపారు. బాధితులకు మంత్రి శ్రీనివాసరెడ్డి అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతీ పేదవాడికి అన్నిసంక్షేమ పథకాలు అందించటంతో పాటు, ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లగాని వెంకటరామారావు, రావెళ్ల జ్యోతిబస్సు, విజయ్కుమార్, రాగూర్ రాంసింగ్, నీలం నాగేశ్వరరావు, చెరుకూరి సురేష్, కంకణాల శివాజీ, వత్సవాయి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణంతో ఖమ్మంకు ఆధ్యాత్మిక శోభ

ప్రజాపక్షం/ ఖమ్మం : తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో ఖమ్మంకు ఆధ్యా త్మిక శోభ రానుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం జిల్లా ఆలయ నిర్మాణం తర్వాత ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఆది వారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించే వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. 15వ డివిజన్‌లోని కొత్తగూడెం, అల్లీపురం గ్రామాలకు సంబంధించి అత్యంత ప్రాధాన్యత కలి గిన స్థలాల సేకరణకు సాధ్యాసాధ్యాలపై రెవెన్యూ మ్యాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిటిడి ప్రమాణాలకు అనుగుణంగా రహదారి సమీప్యాత, వసతి గృహాలు తదితర విషయాలను దృష్టిలో ఉంచుకుని రెండు, మూడు స్థలాలకు ప్రాధాన్యతనిచ్చామన్నారు. టిటిడి అధికారులు, వేద పండితులు ఖమ్మం నగరానికి వచ్చి ప్రతిపాదిత స్థలాలను పరిశీలించిన తర్వాత అనువైన భూమిని ఖరారు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఆర్డీవో నర్సింహా రావు, అర్బన్ తహసీల్దార్ సైదులు పాల్గొన్నారు.

# డిసిసి పీఠం దక్కేదెవరికో..?



(మొదటిపేజీ తరువాయి)

పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురా లు దొబ్బల సౌజన్యతో పాటు కాంగ్రెస్ ప్రముఖులంతా హాజరయ్యారు. దీనితో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నూతి సత్యనారాయణకు దక్కే అవకాశం ఉందని భావిస్తుండగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు, వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ కూడా ఎన్నికల పరిశీలకుడు మహేందర్‌కు తన నామినేషన్ పత్రాలను అందించారు. జైపాల్ వెంట మచ్చా రామారావు, రేచర్ల సత్యం తదితరులు ఉన్నారు. తనకు అధ్యక్ష పదవిని కేటాయిం చాలని కోరుతూ సీనియర్ నాయకులు కొత్తా సీతారాములు సైతం దరఖాస్తు సమర్పించారు.

# ఖమ్మంలో ఓట్ చోరీపై సంతకాల సేకరణ



ప్రజాపక్షం/ ఖమ్మం : ఏఐసిసి, టిపిసిసి పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో ఓట్ చోరీపై ఆదివారం సంతకాల సేకరణ చేపట్టారు. ఖమ్మం టూటౌన్ పరిధిలోని 50, 51, 52, 58 డివిజ న్లలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ మన ఓట్లను చోరీ చేసి బిజెపి దేశంలో పాలన సాగిస్తుందని ఆరోపించారు. ఓట్ల చోరీని తిప్పికొట్టేందుకు దేశ వ్యాప్తంగా సంత కాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు యుగంధర్ తెలిపారు. భవిష్యత్తులో బిజెపి రాజకీయా లను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్, టూటౌన్ ఇంచార్జి శెట్టి రంగారావు, సిహెచ్ విప్లవ్, సోమిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, నల్లమల వేణు, బేబి, నల్లమల సుధాకర్, గద్దం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గైనకాలజిస్టు లేక శిశువు మృతి

ప్రజాపక్షం/ మణుగూరు : సింగరేణి ఆసుపత్రిలో గైనకాలజిస్టు లేక శిశువు మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి తన భార్యను మణు గూరులోని సింగరేణి ఆసుపత్రికి తీసుకెళ్లాడు. తొమ్మిది నెలల గర్భిణీ కావడం, డయాబెటిస్‌తో బాధపడుతుండడంతో పది రోజులకొకసారి కొత్తగూడెం తీసుకెళ్లే వాడు. కొత్తగూడెం సింగరేణి ఆసుపత్రిలో గైనకాలజిస్టు లేకపోవడంతో ఉద్యోగానికి సెలవు పెట్టి తీసుకెళ్లే వాడు. ఆదివారం ఇబ్బంది పడుతుండడంతో ఆమెను తీసుకుని సింగరేణి ఆసుపత్రికి వెళ్లగా గైనకాలజిస్టు లేక కొత్త గూడెం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ పరీక్షించి బేబీకి హార్ట్‌బీట్ లేదని బయట పరీ క్షలు చేయించుకుని రావాలని తెలిపారు. పరీక్షలు చేయించుగా అప్పటికే గర్భస్థ శిశువు చనిపో యిందని సింగరేణి ఉద్యోగి వినయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. సింగరేణి ఏరియా ఆసుప త్రులో గైనకాలజిస్టు లేకపోవడం వల్లే శిశువు మృతిచెందినట్లు వినయ్‌కుమార్ తెలిపారు. ఇప్ప టికైనా మణుగూరులో గైనకాలజిస్టు ను నియమించాలని వినయ్‌కుమార్ కోరారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిద్దాం




**- ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు దండి సురేష్**
**- ఏదులాపురంలో ఘనంగా ఏఐఎస్ఎఫ్‌శాఖ మహాసభ**

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని ఏదులాపురంలో ఏఐఎస్ఎఫ్ శాఖ మహాసభను నిర్వహించారు. తొలుత ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని దండి సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓరుగంటి మృదుల అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు...నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతీసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇలా చేయడం ద్వారా యూనివర్శిటీలను 3,4 రకాలుగా విభజన చేసి విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేయబోతున్నట్లు తెలిపారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని ధ్వజమెత్తారు. ప్రధానంగా బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు కోసం ఈ కుట్రలన్ని పన్నుతుందని ఆరోపించారు. ప్రధానంగా ప్రధాని మోదీ దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిగనిస్తున్నారన్నారు. ఏఐఎస్ఎఫ్‌గా వీటిని ఖండించి, విద్యార్థులను చైతన్య పరచాలని సూచించారు. అనంతరం 23మంది నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు మిడకంటి వెంకటరెడ్డి, వెంపటి సురేందర్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికెల రామకృష్ణ, సభ్యులు షేక్ నాగుల్ మీరా, మధు, వంశీ, మనోజ్, దండి శ్రీజ, మిడకంటి అభిరామ్, వెన్న బోయిన అజయ్, సాగర్, పటాన్ రఫీ, మురళి, అకీల్, ప్రదీప్, సిపిఐ నాయకులు దొంతగాని వెంకన్న, ఉపేందర్, మేళ్లచెర్వు రవి, మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**-జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా తుళ్లూరి లక్ష్మి, మల్లేష్**






ప్రజాపక్షం/ఖమ్మం : తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. తల్లాడలో జరిగిన సంఘం జిల్లా మహాసభలో ఈ ఎన్నిక జరిగింది. మొత్తం 45 మంది తో జిల్లా కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా నిమ్మటూరి రామకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా మహాదేవ లక్ష్మి, జిల్లా అధ్యక్షులుగా తుళ్లూరి లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా గుండెపొంగు మల్లేష్ లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కృష్ణకుమారి, లక్ష్మి, సత్యావతి, కుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రంజాన్‌బీ, సహాయ కార్యదర్శులుగా రహీమున్నీసా, కరుణ, సూరమ్మ, అన్నమ్మ, వెంకటమ్మ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి, మల్లేష్ లు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి నేతృత్వంలో కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయడంతో పాటు కార్మికులకు నెలకు రూ. 10వేల గౌరవ వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# నిబద్ధత గల కమ్యూనిస్టు వెంకట్రావమ్మ



**సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల**

ప్రజాపక్షం/చింతకాని : బతికినంత కాలం నిబద్ధత గల కమ్యునిస్టు గా అయ్యదేవర వెంకట్రావమ్మ బ్రతికిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. సీపీఐ సీనియర్ కార్యకర్త అమర జీవి అయ్యదేవర వెంకట్రావమ్మ(95) ఆదివారం తెల్లవారుజామున మృతిచెందింది. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి కొదుమూరు చేరుకుని వెంకట్రావమ్మ మృతదేహంపై పార్టీ జెండా ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమ్ముల మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కోసం వీరమరణం పొందిన అయ్యదేవర పుల్లయ్య మాతృమూర్తి వెంకట్రావమ్మ కావడం గర్వకారణమన్నారు. తనతో పాటు కుమారులందరినీ కమ్యూనిస్టు పార్టీ నిబద్ధత గల కార్యకర్తలుగా తీర్చిదిద్దడం గొప్పతనమన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపూడి రవి, జిల్లా సమితి సభ్యులు నారపోగు హేమ నాగార్జున, మాజీ సర్పంచ్ నక్కనబోయిన సుజాత కృష్ణ, శాఖ కార్యదర్శి నీరుడు గోవిందరావు, మాజీ కార్యదర్శి చిట్టిమెరు కొండలరావు,నాయకులు బోయిన రవి, నక్కనబోయిన లింగయ్య, నారపోగు శ్రీను, కుటుంబ సభ్యులు అయ్యదేవర ఎర్రయ్య, రవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన సూతకాని జైపాల్



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాల్ మాజీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, తెలంగాణ రెవిన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అత్యంత సన్నిహితుడు అయిన సూతకాని జైపాల్ ఆదివారం ఖమ్మంలో డిసిసిబి ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన కె.మహేమందర్‌ను కలిసి జిల్లా కాంగ్రెస్ ప్రత్యక్ష నామినేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజర్ నెంబర్ మచ్చా రామారావు, వైరా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రేచర్ల సత్యం, ఎన్ఎస్‌యు వైరా నియోజకవర్గ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్, దార్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 14న జరిగే రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి




**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**

ప్రజాపక్షం/సత్తుపల్లి: బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ అమలు చేయాలని ఇటీవలనే కాంగ్రెస్ పార్టీ జీవో నెంబర్ 9 ని తీసుకురాగా దానిపై హైకోర్టు స్టే ఇవ్వటాన్ని నిరసిస్తూ ఈ నెల 14న జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బంద్ ప్రకటించడం జరిగిందని, సత్తుపల్లి నియోజకవర్గంలో పలు రాజకీయ పార్టీలు,కుల సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్. ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పలు పార్టీలు, కుల సంఘుల నాయకులతో జరిగిన సమావేశంలో నారాయణవరపు శ్రీనివాస్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కమ్యూనిస్టు నాయకులు దండు ఆదినారాయణ, సర్వేశ్వరరావులు మాట్లాడుతూ 14న జరిగే బంద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీసీ రిజర్వేషన్ల మద్దతుదారులు హాజరై జయప్రదం చేయాలన్నారు.ఈ సమావేశానికి కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, జనసేన, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, మైనారిటీ లకు సంబంధించిన పలు సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# బదిలీ పోలీస్ అధికారులకు సన్మానం






ప్రజాపక్షం/వైరా: వైరా పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై వెళుతున్న పోలీస్ అధికారులను ఆదివారం ఎస్సై పుప్పాల రామారావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా వైరా పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన కృష్ణమూర్తి ఏఎస్ఐగా పదోన్నతి పొంది మహబూబాబాద్ వెళుతున్నారు. అదేవిధంగా వైరా పోలీస్‌స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహించి అందరికి మనల్ని పొందిన మాతంగి విజయ్ బదిలీపై తల్లాడ వెళుతుండగా వీరిద్దరికి పోలీస్ సిబ్బందికి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గండగలపాడు పల్లె దవాఖానలో పారిశుధ్యం అస్తవ్యస్తం



**-దవాఖానకొస్తే రోగాలు పోవడమేమోగాని కొత్త రోగాలొస్తాయని భయపడుతున్నరోగులు**



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు గండగలపాడులోని పల్లె ప్రాంగణం అస్తవ్యస్తంగా ఉంది. ఈ పల్లె దవాఖానాలో వైద్యులు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు అందే నమ్మకత్యం కాని విధంగా ఉంది. ఎందుకంటే పల్లె దవాఖానా హాస్పిటల్ ప్రాంగణం మొత్తం పిచ్చి మొక్కలతో బావి చుట్టూ బురద నీరుతో దర్శనమిస్తున్నాయి. హాస్పిటల్‌కి వచ్చిన వైద్యులు హాస్పిటల్ పరిస్థితిని కూడా పట్టించుకోవాలి కదా..రోగాల నివారణ కోసం పెట్టిన పల్లె దవాఖానాకి వస్తే రోగాలు వచ్చేటట్లు కనిపిస్తూ ఉంది. అసలే అంతంత మాత్రాన వైద్యసేవలు అందుతూ ఉన్నాయి. వైద్యులు ఎప్పుడు వస్తారో కూడా ఎప్పుడు పోతారు కూడా తెలియని పరిస్థితి. పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారు. అదే మీ ఇల్లు అయితే అలా అపరిశుభ్రంగా వదిలిపెడతారా ఒక్కసారి ఆలోచించాలి. ఆరోగ్యాన్ని కాపాడే మీరు మీ హాస్పిటల్ ప్రాంగణమే ఆరోగ్యంగా కనిపించే విధంగా లేదంటే ఏ విధంలో ఉందో పరిస్థితి ఆలోచించండి. రాష్ట్ర ప్రభుత్వం వ్యాధుల నిర్మాణం కోసం పరిసరాల పరిశుభ్రత కోసం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపడుతూ ఉంటే దానికి విరుద్ధంగా గండగలపాడు పల్లె దవాఖానాలో ఎలాంటి ఫ్రైడే డ్రైడే చేపట్టడం లేదని అర్థమవుతుంది. జిల్లా వైద్యులు ఒక్కసారి గండగలపాడు పల్లె దవాఖానాపై దృష్టి సారించి ప్రజలకు పారిశుద్ధ్యం ద్వారా వ్యాధులు సంభవించకుండా దవాఖానా ప్రాంగణం మొత్తం శుభ్రపరిచి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆరోగ్య వాతావరణం కల్పించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రజాపక్షం/చింతకాని : చింతకాని మండలం నాగులవంచ ఎన్నెస్పీ కాలువ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొన్న సంఘటనలో బోనకల్లు మండలం ముష్టికుంట్లకు చెందిన బంధం లక్ష్మీ నారాయణ(45) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీ నారాయణ తో పాటు కుమారుడు గగన్ ద్విచక్రవాహనంపై ఖమ్మం నుంచి ముష్టికుంట్ల వెళుతుండగా నాగులవంచ లో మద్యం దుకాణం సమీపంలో ఓ లారీ ఆర్అండ్ బీ రహదారిపై ఎలాంటి హెచ్చరిక బోర్డు లేకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా రోడ్డు పై నిలిపివేశాడు. ఆ లారీని మూలమలుపు వద్ద వెనుకనుంచి వచ్చి వీరి ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ సమయంలో అటుగా వెళ్తున్న చింతకాని పోలీసులు లారీ కింద ఇరుక్కుపోయిన ఇద్దరిని బయటకు తీశారు . ఎస్సై లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసు వాహనంలో క్షతగాత్రులను ఇద్దరినీ ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ లక్ష్మీ నారాయణ కొద్దిసేపటికే మృతిచెందాడు. తీవ్ర గాయాలైన గగన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. లక్ష్మీ నారాయణకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాపక్షం/చింతకాని : ఎటువంటి ధృవీకరణ పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు జగన్నాధపురం సమీపంలో ఆదివారం పట్టుకున్నారు.ముదిగొండ మండలం గంధసిరి నుంచి ఆట్రాక్టర్ వస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరేందర్ తెలిపారు.

## మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహాదేవ లక్ష్మీ జిల్లా సహాయ కార్యదర్శిగా షేక్ రహీమున్నీసా



ప్రజాపక్షం/సత్తుపల్లి: తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా రెండవ మహాసభ సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ లోని జిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ మహాసభలో సత్తుపల్లి మండలానికి చెందిన మహాదేవ లక్ష్మి ని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోగా, జిల్లా సహాయ కార్యదర్శిగా షేక్ రహీమ్ మున్నీసాను ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులుగా జక్కంపూడి వెంకటలక్ష్మి, పొదిలి జయమ్మ, ధారావత్ శ్రీ లక్ష్మ ణులను ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను రాష్ట్ర, ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ నాయకులు అభినందించారు. ఎన్నికలకు సహకరించి సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి బసవయ్య, తెలగారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి నివాళి




ప్రజాపక్షం/సత్తుపల్లి: తుంగతుర్తిలో జరిగిన మాజీ మంత్రి కీర్తిశేషులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతరావు, తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు సభ్యులు, సహచర ఎమ్మెల్యేలతో కలసి సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ శనివారం హజరై దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం స్టేజిపినపాక వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి తర్వాత చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తల్లాడ నుంచి వైరా వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్యన పవన్(22) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పవన్ కొణిజర్ల గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో వ్యక్తికి తీవ్ర గాయాలు లకావడంతో 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంగారావును సన్మానించిన మిత్రులు




ప్రజాపక్షం/వైరా: వైరా మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన బోళ్ల గంగారావుని శనివారం తన పదో తరగతి మిత్ర 19871988 బృందం మర్యాదపూర్వకంగా మిత్రులందరికి ఒకచోట కలిసి మార్కెట్ చైర్మన్ గంగారావును శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ స్నేహితుడు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధి లక్ష్మీనర్సయ్య, మిట్టపల్లి సైదేశ్వరరావు, దనాలకోట దుర్గాప్రసాద్, మిట్టపల్లి రాము, ఊటుకూరు రామారావు, నంబూరి నర్సింహారావు, దేవత కిషోర్, షేక్ జాని, గండు యాదగిరి, కస్తాల శ్రీనివాసరావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కొల్లి హనుమంతరావు, సిరిపురం రవి పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్న పట్టించుకోరా..?

- ఇష్టానుసారంగా వందలాది ఇసుక లారీలు
- కిలో మీటర్ల మేర ట్రాఫిక్
- నరకయాతన పడుతున్న ప్రజలు
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావుల పల్లి రవికుమార్



ప్రజాపక్షం/దుమ్ముగూడెం: మితి మీరిన ఇసుక లారీల వల్ల ఈ ప్రాంత ప్రజల ప్రాణాలు పోతున్న పాలకులకు,అధికారులకు ఏమి పట్టనట్టుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావుల పల్లి రవికుమార్, మండల కార్యదర్శి బొల్లోజు వేణు విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని నర్సా పురం గ్రామ ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ రోజుల్లో భద్రాచలం నుండి వెంకటాపురం రోడ్డుపై వాహన రద్దీగా సాధారణంగా ఉండేదని, గత రెండేళ్లుగా మితి మించిన ఇసుక లారీల బీభత్సంతో రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారాయన్నారు. దీంతో ఈ మార్గం గుండా ప్రయాణం అంటే అర చేతిలో ప్రణాలు పెట్టుకునే పరిస్థితులు వచ్చాయని తెలిపారు. ఈ విషయంపై మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు రోడ్లపై ధర్నాలు, పాదయాత్రలు చేసిన ఫలితం లేకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. అత్యవసర సమయంలో ప్రజలు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని రోడ్డు గుండా ప్రాయాణం అంటే ప్రాణ భయంతో భీకరిల్లుతున్నారని తెలిపారు.

### చిన్న పాటి వర్షానికే...

నిత్యం వందలాదిగా వస్తున్న ఇసుక లారీలతో చిన్నపాటి వర్షానికే రోడ్లపై ఉన్న గుంతలపై నీరు చేరి లారీలు గోతుల్లో ఇర్కుపోవడంతో కిలో మిటర్ల మేర వాహనాలు స్థంబిస్తున్నాయని తెలిపారు. దీంతో ప్రజలు చేరవలసిన గమ్యానికి సకాలంలో చేరలోక పోతున్నారని తెలిపారు. ఇసుక లారీల అతివేగానకి ద్విచక్ర వాహన దారులు ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు.

### నరక యాతనతో ప్రజలు...

ఈ ప్రాంతంలో ఇసుక లారీల భీభత్సనాకి ప్రతి నిత్యం ప్రజలు నరక యాతన పడుతున్నారని రోడ్ల న్ని అస్తవ్యస్తంగా మారటంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నప్పటికి స్పందించాల్సిన ఉన్నతాధికారులు తమకేమి పట్టనట్లు ఉంటున్న తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పడికైన జిల్లా అధికార యంత్రాంగం దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఇసుక లారీల రద్దీని నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సి భాద్యత ఉందని తెలిపారు. పరిస్థిలు మారక పోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు.

### లారీలను నియంత్రిస్తాం : సిఐ

నర్సాపురం గ్రామ ప్రధాన రహదారిపై జరుగుతున్న దర్నావద్దకు సిఐ వెంకటప్పయ్య చేరుకుని దర్నానుద్యేశిచి ఆయన మాట్లాడారు. ఇకపై ఈమార్గం గుండా ఇసుక లారీల రద్దీని తగ్గించేందుకు ఇక్కడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీకు వెళ్లి ఇసుక లారీలను నియంత్రించెందుకు కృషి చేస్తానని హామి ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ఐండల సహాయకార్య దర్శులు తాటిపూడి రమేష్ కాక వెంకటేశ్వరరావు, సోసైటి డైరెక్టర్ కిలిమి ఎల్లా రెడ్డి, చప్పిడి రాంచంద్రరావు, అమరి వాది శంఖర్, చెంచల కృష్ణ, మడకం ముత్తయ్య, దేగల బజారు, పొడియం మణి, ఐనబోయిన శేఖర్, తామ చిన ముత్తయ్య, బొమ్మిడి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## జాతీయస్థాయి చదరంగం టోర్నమెంట్‌కు ఎంపికైన శ్రాగ్వీ

**టీం కెప్టెన్‌గా వెళ్లి జాతీయస్థాయిలో టీమ్‌ను గెలిపించిన శ్రాగ్వీ**




ప్రజాపక్షం/సత్తుపల్లి: చదరంగం అంటేనే ఓ మోస్తరు సామాజిక, ఆర్థిక స్థాయి కుటుంబం పిల్లలు ఆడే ఆటగా గుర్తింపు ఉంది. అలాంటి ఆటలో జాతీయ స్థాయిలో ఎంపిక కావడం అరుదైన విషయమే. సత్తుపల్లి మండలం సదాశివుని పాలెం గ్రామానికి చెందిన వినుకొండ వెంకటేశ్వరరావు, సుజాత దంపతులది ఒక సాధారణ కుటుంబం. సాధారణ కుటుంబం నుండి వచ్చిన శ్రాగ్వీ జాతీయ స్థాయికి ఎంపికై, టీం కెప్టెన్ గా వెళ్ళి జాతీయ స్థాయిలో టీంను గెలిపించి అందరి చూపును తనవైపుకు తిప్పుకుంది. శ్రాగ్వీకి బాల్యం నుండి చదరంగంపై మక్కువ ఉండటంతో తండ్రి వినుకొండ వెంకటేశ్వరరావు ప్రోత్సహించారు. విద్యార్థిని సత్తుపల్లి సాయిస్ఫూర్తి డిఏవి ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. 9వ తరగతి చదువుతున్న వినుకొండ శ్రాగ్వీ రాష్ట్రస్థాయిలో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికైంది. శ్రాగ్వీ మొదటిగా కస్టర్ ప్రైజ్ చదరంగ క్రీడల్లో భాగంగా కొత్తగూడెంలో జరిగిన పోటీలో పాల్గొని రాష్ట్రస్థాయి టోర్నమెంట్ కు ఎంపికైంది. ఆ తదుపరి నేడు రాష్ట్రస్థాయిలో అనగా చెన్నై, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక పాల్గొన్న టీంలలో జరిగిన చదరంగం పోటీల్లో తలపడి జాతీయస్థాయి




పోటీలో ఎంపికైంది. ఈ సందర్భంగా సాయిస్ఫూర్తి డిఏవి ప్రిన్సిపల్ సాయి శ్రీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 2000 స్కూల్స్ ఈ సంవత్సరం గేమ్స్ నిర్వహిస్తున్నాయని మొదటిగా జోనల్ స్థాయి పాల్వంచలో 29 జూలై 2025 న జరిగిన టోర్నీలో సుమారు 12 స్కూల్స్ పాల్గొనగా చదరంగం పోటీలో సత్తుపల్లి సాయిస్ఫూర్తి డిఏవి నుండి నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. శుక్రవారం నిర్వహించిన చదరంగం పోటీలో వినుకొండ శ్రాగ్వి కెప్టెన్గా వ్యవహరించిన టీం జాతీయస్థాయిలో గెలుపొందిందని తెలిపారు. టీంలో శ్రాగ్వి తో పాటు ఎంపికైన విద్యార్థినిలు భవ్య శ్రీ, దైదీప్తినిలను సాయిస్ఫూర్తి హనరరీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ టెస్ట్ చైర్మన్ బండి అన్విద, సాయిస్ఫూర్తి డిఏవి స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ పట్టణ ప్రముఖులు, అధికారులు, కుటుంబ సభ్యులు శ్రాగ్వి ను అభినందించారు.

## ఎన్ఎండిసి పునరుద్ధరణకు కృషి చేస్తా : పొంగులేటి

**మంత్రి పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ నాయకులు**

ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచలోని ఎన్ఎండిసి కర్మాగారం పునరుద్ధరణకు కృషి చేస్తానని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. పాల్వంచ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాలె జానకి రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం కలిశారు. ఈ సంధర్భంగా పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. 450 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎన్ఎండిసి కర్మాగారం ఖాయిలా పడటంతో ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని, వెంటనే ప్లాంటును అభివృద్ధి పరచాలని కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పాల్వంచను పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చేయటానికి తన వంతుగా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఎన్ఎండిసి ప్రతినిధులతో మాట్లాడి దాని పునరుద్ధర



ణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, బానోత్ రాము నాయక్, సక్రు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఆగని రేషన్ బియ్యం దందా..!

- వైరా గ్రీన్ ఫీల్డ్ హైవే క్యాంపుకు భారీగా రేషన్ బియ్యం తరలింపు
- మా దందా అడ్డుకునేది ఎవడు అంటున్న వ్యాపారి
- వ్యాపారికి అండగా అధికారులు?
- రెండు శాఖల పేర్లు వాడుకుంటున్న వైనం





ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీలో రేషన్ బియ్యం దందాకి హద్దు ఆపు లేకుండా పోయింది. ఈ దందాలో మమ్మల్ని ఆపేది ఎవడు మమ్మల్ని అడ్డుకునేది ఎవడు అనే రేషన్ బియ్యం డాన్ మాటలు ఇప్పుడు వైరాలో హాట్ టాపిక్‌గా మారాయి. మా వెనుక అధికారులు అండదండలు ఉన్నాయి. మమ్మల్ని ఏమి చేయలేదు అని డాన్ జోరుగా ప్రచారం చేస్తున్నట్లు సమాచారం. అసలు ఆ రేషన్ డాన్‌కి ఎవరు అండగా ఉన్న ఆ అధికారులు, ఆ అధికారుల పేరును పదేపదే ఆ రేషన్ బియ్యం వ్యాపారి ఎందుకు చెబుతున్నారు. ఏదైనా విషయం జరిగిన వెంటనే ఆ కార్యాలయానికి పోయి ఎవరిని కలుస్తున్నాడు. దీని వెనుక నుండి నడిపిస్తుంది ఎవరు? అనేది కూడా ఇప్పుడు ఆలోచించంఅల్సిన అవసరం చాలా ఉంది. ఒకపక్క పేదవాడికి అందాల్సిన రేషన్ బియ్యాన్ని అడ్డగోలుగా అక్రమ మార్గంలో కొంతమంది రేషన్ డీలర్లతో సంబంధాలు



పెట్టుకొని జోరుగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామం వద్ద ఉన్న గీన్‌ఫీల్డ్ హైవే క్యాంపుకి తరలిస్తున్నారు. రేషన్ షాపుల క్యాంప్‌కి తరలిస్తున్నారు. రేషన్ షాపుల వద్ద బియ్యం ఇచ్చే సమయంలో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులు హాల్‌చల్ చేస్తున్నారు. కొంతమంది రేషన్ షాపులు నిర్వాహకులు మా రేషన్ షాపు వద్ద ఉండదు అని పలుసార్లు మందలిచ్చిన నన్ను అడ్డుకునేది ఎవరు? మీకేంటి సంబంధం మీ అధికారులే నా వెనుక ఉన్నారు అని జోరుగా ప్రచారం చేస్తున్న మాటలు అని సమాచారం. డీలర్‌లు కొంతమంది సివిల్ సప్లై అధికారులకు సమాచారాన్ని కూడా అందిచంఆరు. విచిత్రం ఏమిటంటే అడ్డుకట్ట వేయాల్సిన రెండు శాఖలకు సంబంధించిన పేరును రేషన్ వ్యాపారి జోరుగా వాడుకుంటున్నాడు. గత మూడు రోజుల క్రితం రెవిన్యూ అధికారులు అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకొని తహాశీల్దార్ కార్యాలయానికి తీసుకుపోయిన పది నిముషాలకే బయటికి వచ్చి మరల రేషన్ షాపు వద్ద హాల్‌చల్ చేశాడు. దీంతో ఆ షాపు నిర్వాహకులు ఏమిటి పట్టుకున్న పది నిముషాలకు వచ్చాడు. అతను మళ్లీ రేషన్ షాపు ముందుకు రావడంతో సివిల్‌సప్లై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు అక్రమ రేషన్ వ్యాపారికి అడ్డుకట్ట వేస్తారు? అండగా నిలబడతారా అని వేచిచూడాల్సిందే.

# పచ్చని వృక్షాలపై గొడ్డలి వేటు...!

- అర్ధరాత్రి దాటితే కోత మిల్లులకు కలప
- చోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు



ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం : మానవ మనుగడకు జీవనాధారమైన వృక్ష సంపదను కొందరు వ్యక్తులు అక్రమ డబ్బు సంపాదన కోసం వ్యాపారంగా మార్చుకుని వేల చెట్లను గొడ్డల ద్వారా కోత మిషన్ల ద్వారా సంవత్సరాల తరబడి పెరిగిన చెట్లను రాత్రికి రాతే మాయం చేస్తున్నారు. పాలక ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొక్కలను నాటించి వాటి సంరక్షణను తీసుకుని వృక్షాలుగా మారుస్తుంటే స్థానిక రాజకీయ నాయకుల ప్రోతల్బంతో కొందరు వ్యక్తులు రూపాయి ఖర్చు లేకుండా కలప వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. మండల పరిధిలోని లక్ష్మీ దేవిపల్లి హస్నాబాద్ గ్రామల మధ్య వందలాది ట్రిప్పుల కలపను నరికి రోడ్డుపై పడవేడి తరలించేందుకు సిద్ధంగా ఉంచారు. తిరుమలాయపాలెం ములకపల్లి మార్గ మధ్యలో



చెరువు కట్టపై పెద్ద పెద్ద చెట్లను నరికి తరలించారని సమాచారం. మండలంలోని ఎక్కువ కలప వ్యాపారం జరిపే వ్యక్తులు కోత మిల్లుల యాజమానులతో కుమ్మక్కై కలపను తరలిస్తున్నారు. పిండిప్రోలు, ఏదులచెరువు, తిప్పారెడ్డిగూడెం, జల్లేపల్లి హైదర్‌సాయిపేట, తాళ్ళచెరువు, సోలీపురం, పైనంపల్లి, రాఘునాధపాలెం, సుబ్లేడు, తిరుమలాయం గ్రామాల నుంచి ఎక్కువగా రాత్రి సమయాల్లో వేప సంద్ర సంబంధించి చెట్లను నరికి పెద్ద సైజు ఉన్న మొద్దులను కోత మిల్లలకు చిన్న సైజు ఉన్న వాటిని ఇటుకబట్టీలకు తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్న మండలంలో అటవీశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా వారికి సహకరిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తిరుమలయపాలెం మండలం నుంచి కలప రవాణా చేసే వ్యాక్తులపై చర్యలు తీసుకుని రాత్రి సమయాల్లో మండల ప్రధాన కూడళ్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తు నిర్వహిస్తే ఈ అక్రమ కలప రవాణాతో పాటు రాత్రి సమయాల్లో అక్రమ వ్యాపారానికి కూడా అరికట్టవచ్చునని ప్రజలు భావిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలి

ప్రజాపక్షం/కూసుమంచి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం నుండి ఎంపీటీసీ, సర్పంచి అభ్యర్థులను ఎక్కువ సంఖ్యలో గెలిపించుకొని సిపిఎం సత్తా చాటాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో జరిగిన ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం(కోర్టు తీర్పు)బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు వెళ్తారా.. లేదా..50శాతం రిజర్వేషన్ దాటకుండా ఎన్నికలకు వెళ్తారా..అనేది వేచి చూడాలని, రానున్న కోర్టు తీర్పుకు అనుకూలంగా రిజర్వేషన్లులో మార్పులు, చేర్పులు, ఉన్న, లేకున్నా మండలంలో సిపిఎం పార్టీ బలంగా ఉన్న అన్ని గ్రామాలలో సిపిఎం ఎంపీటీసీ, సర్పంచుల అభ్యర్ధులను గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, బసిరద్దీన్, మాజీ జెడ్‌పిటిసి సభ్యురాలు ఎర్రబోయిన భారతి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బిక్కసాని గంగాధర్, కర్ణబాబు గన్యానాయక్, వివిధ గ్రామాల పార్టీ శాఖ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సందడిగా మారిన పెద్దమ్మతల్లి దేవాలయం



ప్రజాపక్షం/పాల్వంచ : మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామాల మద్యన కొలువై ఉన్న ( శ్రీకనకదుర్గ ) పెద్దమ్మతల్లి దేవాలయం ఆదివారం అధిక సంఖ్యలో వచ్చిన భక్తులతో సందడిగా మారింది. ముందుగా భక్తులు జన్మ స్థలంలో ఉన్న అమ్మవారిని దర్శించుకొన్నారు. పెద్దమ్మతల్లికి చీరలు, కనుములు, సారె సమర్పించారు. క్యూలైన్‌లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకొన్నారు. ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రజనీకుమారి, ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, సబ్యులు అడుసుమిల్లి సాయిబాబ, శనగారపు శ్రీనివాసరావు, చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి పొంగులేటికి వివాహ ఆహ్వానం



ప్రజాపక్షం/కారేపల్లి: కారేపల్లి మండల పరిధిలని మేకల తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు భూక్య గణేష్ వివాహాన్ని రావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆహ్వాన పత్రికను అందించారు. అదే విధంగా కారేపల్లి మైనార్టీ నాయకులు ఎండి యాకూబ్ కుమారుడు రెహమాన్ వివాహాన్నికి రావాలని ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ సంతోష్, భూక్య గణేష్, భూక్య శ్రీకాంత్, భూక్య మహేష్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



ప్రజాపక్షం/కారేపల్లి: కాంగ్రెస్ నాయకులు షేక్ సైదులు, గుత్తా నారాయణ సమక్షంలో విశ్వనాథ పల్లి ఉమ్మడి పంచాయితీ మాజీ సర్పంచ్ కాంతి, వారి కుమారుడు అజ్మీరా నరేష్, కోడలు నికిత, బజ్జ తండ ఉప సర్పంచ్ మోహనరావు, బొక్కల తండా బిఆర్ఎస్ నాయకులు బాబులాల్‌లు వైరా ఎంఎల్ఏ మాళోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరడం జరుగుతుందన్నారు.

## దామోదర్‌రెడ్డికి నివాళి



ప్రజాపక్షం/కూసుమంచి:పాత లింగాల ముద్దుబిడ్డ తుంగతుర్తి పులిబిడ్డ సూర్యాపేట టైగర్ జనహృదయ నేత మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డికి ఆదివారం నాడు తుంగతుర్తిలో జరిగిన దశ దిన కర్మను పరిష్కరించుకొని కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు నీరాజనాలు పలుకుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గోరీలపాడు తండా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాసు నాయక్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కందుల రాంబాబు, బెల్లంకొండ కృష్ణమూర్తి, గుండా భూపాల్‌రెడ్డి, చెన్ను వెంకటరమణ, కందుల వెంకన్న, గుండా లింగారెడ్డి, బుచ్చిరెడ్డి, సురేందర్‌రెడ్డి, ఫణిందర్‌రెడ్డి, గుండాపెద్ద బుచ్చిరెడ్డి, కొక్కిరేణి రామనాథం, తదితరులు పాల్గొన్నారు.

## మసీద్ ఏ ఫైనల్ ప్రారంభోత్సవం చేసిన జారే



ప్రజాపక్షం/ములకలపల్లి: మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో మసీద్ ఏ ఫైనల్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఆదివారం నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ జారే ఆదినారాయణ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీ సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ముస్లిం సోదరుల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జెడ్‌పిటిసి బత్తుల అంజి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వీడియోస్ కాలనీలో ఉద్రిక్తత

**-కాంగ్రెస్ నేత నరేందర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**





**ప్రజాపక్షం/ఖమ్మం :** రెండు రోజులుగా ఖమ్మం 54వ డివిజన్ పరిధిలోని వీడియోస్ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శని, ఆదివారాల్లో ఈ ఆందోళనలు జరిగాయి. ఈ క్రమంలో ఆదివారం కాంగ్రెస్ నాయకుడు, 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల భర్త నరేందర్‌ను, మంజులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే... మిక్కిలినేని నరేందర్‌పై చెరుకూరి చంద్రశేఖర్, సుజాత దంపతులు దాడి చేయించేందుకు ప్రయత్నించారని మిక్కిలినేని మంజుల ఆరోపించారు. శనివారం సాయంత్రం కొంత మంది రౌడీలు నరేందర్‌ను అడ్డగించి దాడి చేసేందుకు ప్రయత్నించారని ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. ఆదివారం ఉదయం కాంగ్రెస్ పిలుపు మేరకు ఓట్ చోరీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళితే చెరుకూరి సుజాత అవహేళన చేసి తమను ఇష్టానుసారంగా మాట్లాడిందని మంజుల తెలిపారు. తాము ఇదేమిటని ప్రశ్నిస్తే పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు రాకేష్ పై డోర్నకల్‌కు చెందిన రౌడీలు దాడి చేశారని ఆమె మీడియా సమావేశంలో తెలిపారు. ఖమ్మం పోలీసులు పట్టించు కోవడం లేదని ఖమ్మంలో ఎప్పుడు లేనివిధంగా రౌడీ ముఖలు తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. ఇదిలా ఉండగా చెరుకూరి సుజాత, చంద్రశేఖర్‌లు కూడా మీడియా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి ఆ తర్వాత రద్దు చేశారు. మొత్తంగా ఒక కుటుంబ పంచాయతీ వ్యవహారమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తుంది.

# రౌడీ చర్యలను పోలీసులు పట్టించుకోరా..?

**-సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్**




**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రశాంతమైన ఖమ్మం నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ కొంత మంది రౌడీ చర్యలకు పాల్పడుతుంటే పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదని సిపిఐ (ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్, జి. రామయ్య, పుల్లయ్యలు ప్రశ్నించారు. ఖమ్మం నగరంలో డోర్నకల్ ఎంఎల్‌ఏ అనుచరుడైన లిక్కర్ డాన్ తన గ్యాంగులను వెంటేసుకుని బెదిరింపులు, అరాచకాలు సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని వారు ఆరోపించారు. అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలను పరిష్కరించే నెపంలో గంజాయి బ్యాచ్, తాగుబోతులు, రౌడీ షీటర్లు ఇండ్లలో జొరబడి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఏసిపి ఆఫీసుకు అతి సమీపంలో ఇలాంటి బెదిరింపులు జరుగుతుంటే ఎందుకు మౌనంగా పోలీసులు ఉంటున్నారని వారు ప్రశ్నించారు. ఖమ్మం పౌర సమాజం ఇటువంటి అరాచకాలను సహించదని పోలీస్ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని రౌడీ చర్యలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యార్థి దశ జీవిత జ్ఞాపకాలు మరపురానివి




**ప్రజాపక్షం/ మధిర :** ప్రతి ఒక్కరిజీవితంలో విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యత కూడుకున్నదని ఆనాటి జ్ఞాపకాలను ప్రతిఒక్కరూ నేడు నెమరవేసుకుంటూ ఆ తీపి జ్ఞాపకాలతో జీవిత ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఉంటారని, ప్రతిఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైందని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు. ఆదివారం రెడ్డి గార్డెన్‌లో డిగ్రీ కళాశాల 1989 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేడు ప్రతి ఒక్కరి జీవితంలో విద్యా ర్థి దశ ఎంతో ప్రాముఖ్యమైందని, అది ఎప్పటికీ మర్చిపోలేనిదని గుర్తు చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ పాత జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రం గా హన్మంతరావు, డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో ఖరీఫ్ వరి కోతలు ప్రారంభం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లో ఖరీఫ్ వరి కోతలు ఆదివారం ప్రారంభమయ్యాయి. కల్లూరు మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి, వాచ్యనాయక తండా, చంద్రుపట్ల, జీడిబిపల్లి ఆయా గ్రామాలలో ఆదివారం నుంచి వరి కోతలు రైతులు ప్రారంభించారు. ఖరీఫ్ సీజన్లో 33,400 ఎకరాలు లో 21 మంది రైతులు, ఎకరాకు 25000 రూపాయలు పెట్టుబడితో ఖరీఫ్ సీజన్లో వరి పంటను సాగు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన దళారులు కల్లాలకు ప్రవేశించి 1350 రూపాయలుకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దిగుబడి కేవీఎం 12 368 అనే వంగడం ఎకరాకు 40 బస్తాలు దిగుబడి వస్తుందని ఎర్ర బోయినపల్లి గ్రామానికి చెందిన రైతు నాగళ్ళ శ్రీనివాసరావు తెలిపారు. పంట అనుకూలంగా ఉన్న సరైన సమయంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించక పోవడం వలన దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. మరికొన్ని వంగడాలకు చీడ పీడల వలన దిగుబడి తగ్గుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారిని రూపాను వివరణ కోరగా మరో రెండు రోజుల్లో 35 కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి సిద్ధం చేసినట్లు తెలిపారు.

## మహేందర్‌కి నామినేషన్ పత్రాలు అందించిన నూతి



**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేసుల్లో ఉన్న నూతి సత్యనారాయణ శనివారం ఏఐసిసి పరిశీలకులు కె.మహేందర్‌ని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ కొండబోలు కోటేశ్వరరావుతో కలిసి జిల్లా కాంగ్రెస్ ప్రత్యక్ష పదవికి నామినేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో దొబ్బల సౌజన్య, వైరా మండల అధయక్షులు నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారావు, దొడ్డా పుల్లయ్య, మచ్చా బుజ్జి, రంగా జనార్ధన్, పెద్దప్రోలు లక్ష్మయ్య, వేముల రత్నాకర్, శేఖర్‌రెడ్డి, వేల్పుల మురళి, నూతి వెంకటేశ్వరరావు, వీరభద్రం, కిసాన్ సెల్ శేఖర్ వేల్పుల, కిరణ్ పాల్గొన్నారు.

## పువ్వుల సాగుతో లాభాలు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలువురు రైతు లు బంతిపూల సాగుతో లాభాలు పొందుతున్నట్లు రైతులు తెలుపుతు న్నారు. మండల పరిధిలోని పెద్ద కోరుకొండి, కప్పల బంధం, పాయ పూర్, చిన్న కోరుకొండి, కల్లూరు తదితర గ్రామాలలో 20 ఎకరాలలో పది మంది రైతులు బంతిపూల సాగును కొనసాగిస్తున్నారు. ఒక్కో ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడితో కొనసాగిస్తూ లాభాలు ఆర్జిస్తున్నట్లు వారు తెలుపుతున్నారు. రెండు నెలల పాటు సాగు చేసి పెంచిన తర్వాత మరో రెండు నెలలు పాటు అమ్మకాలకు పెడతారు. కేజీల ప్రకారం, క్వింటాల ప్రకారం ఎగుమతి చేసి ఇతర మండలాలకు, జిల్లాలకు ఈ ప్రాంతం నుంచి అధికంగా ప్రజలు కొనుగోలు చేసుకుని వెళ్తున్నారు. ఈ సమయంలో గత దసరా, బతుకమ్మ, స్వాముల ఇరుముడి, కార్తీక మాసం, శుభకార్యాలకు, అధిక సంఖ్యలో ఈ బంతిపూల ని ప్రత్యేక పూజలకు వాడుకలో ఉండటం వలన ఇవి వచ్చే ఫిబ్రవరి వరకు కూడా డిమాండ్ ఉంటుందని రైతులు తెలుపుతున్నారు. పెట్టుబడి తో పాటు లాభాలు కూడా వస్తాయని వారు వివరిస్తున్నారు.

## కూసుమంచి మండలంలో సిఎస్‌సి ఉచిత ఆరోగ్య పరీక్షలు



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని ముత్యాలగూడెం, చేగొమ్మ గ్రామాలలో సిఎస్‌సి(కామన్ హెల్త్ సర్వీస్ సెంటర్) హెల్త్ కేర్ ఆధ్వర్యంలో శని, ఆదివారాలలో లేబర్ కార్డు ఇన్సూరెన్స్ కలిగిన వారికి 25వేల రూపాయల విలువ చేసే ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వ హిస్తున్నారు. ఈ ఆరోగ్య పరీక్షల్లో 58 రకాల ఆరోగ్య పరీక్ష లు మూడు నెలల వరకు ఉపయోగపడే విధంగా ఉంటాయని ప్రతి సంవత్సరానికి ఒక సారి నిర్వహించే ఈ వైద్య పరీక్ష లను గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అత్యవసరంగా ఈ పరీక్షల ఫలితాలలో క్యాన్సర్, ఎయి డ్స్ మొదలైన జబ్బులు ఉంటే వారిని వెంటనే గుర్తించి వారికి తగిన చికిత్స చేసే విధంగా సిఎస్‌సి వైద్య పరీక్షలు తోడ్పడుతుందని బాధ్యులు తెలిపారు. ఈ ఆరోగ్య పరీక్షలలో ముందుగా లేబర్ కార్డు ఉన్న వారికి రిజిస్ట్రేషన్ చేసి అనంతరం రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి అనంతరం బార్ కోడ్ పద్ధతిలో ఆన్లైన్‌లో నిర్వహించి సమాచారం అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఎస్‌సి క్యాంప్ కోఆర్డినేటర్ అశోక్, సభ్యులు సాయి తేజ, శ్రీలత, జిలాని, రాజు, మణికంఠ, గణేష్ పాల్గొన్నారు. ఇప్పటి వరకు చేగొమ్మ, ముత్యాలగూడెం గ్రామాలలో సుమారు రెండు వందల మందికి ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

## దసరా క్రికెట్ టోర్నీలో అద్భుత ప్రదర్శన



**ప్రజాపక్షం/కరకగూడెం:** పినపాక మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన రెండు జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో పద్మాపురం గ్రామానికి చెందిన పఠాన్ అతిక్ ఖాన్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. నాలుగు మ్యాచ్‌లలో 18 వికెట్లు తీసి బ్యాటింగ్‌లో 88 పరుగులు సాధించాడు. అతడి ప్రతిభను గుర్తించిన టోర్నీ నిర్వాహకులు "మ్యాన్ ఆఫ్ ది సిరీస్" అవార్డుతో సత్కరించి రూ. 3,016 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా అతిక్ మాట్లాడుతూ నా ప్రదర్శనకు సహకరించిన జట్టు సభ్యులు, గ్రామస్థుల ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో ఇంకా మెరుగైన స్థాయిలో రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు సంతోష్, కోటి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడ్డ వ్యక్తికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన చోటు చేసుకుంది. మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగోలనకు గ్రామానికి చెందిన సంగెపు సుదాకర్ నిన్న రాత్రి సమయంలో మహబూబ్ నగర్ నుండి విశాఖపట్నం వెళ్తున్న రైలు నుండి మధిర రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి అక్కడికి చేరుకుని ఆర్మే ఫౌండేషన్ సహకారంతో మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. క్షతగాత్రునికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ప్లాస్టిక్‌తో అనేక అనర్థాలు..!

**– అరికట్టడానికి స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలతో కమిటీలు వేయాలి.. బాధ్యతలు ఇవ్వాలి**

**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడానికి మరోమారు అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలి. స్వచంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, వ్యాపార వర్గాలతో కలిపి ప్రత్యేక కమిటీలు వేసి ప్రజలకు విరివిరిగా అవగాహన కల్పించాలి. గత కొన్ని నెలల క్రితం పర్యావరణానికి హానీ కలిగించే ప్లాస్టిక్‌పై సమరం సాగించి పాల్వంచ, పాల్వంచ మండలంలో అవగాహన కల్పించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించారు. అధికారులు కఠినంగా వ్యవహరించారు. ప్లాస్టిక్ వ్యాపరులపై పలుమార్లు జరిమానాలు విధించారు. వ్యాపారులు, పర్యావరణ ప్రేమికులు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. దీనితో పాల్వంచ మండల వ్యాపత్తంగా 95 శాతం ప్లాస్టిక్ వినియోగం తగ్గించారు. ప్రతీ షాపు యాజమాని గుడ్డ సంచులను ఇచ్చేవారు. దానికి ఖరీదు కట్టి ఇచ్చేవారు. దీనితో వినియోగదారులు ఇంటివద్ద నుండి నాణ్యమైన సంచులు తెచ్చుకోవటానికి అలవాటు పడ్డారనటంలో ఎలాంటి సందేహం లేదు. చివరకు చిన్న, చిన్న వీధి వ్యాపారాలు చేసుకొని జీవనం సాగించే వారు కూడా ప్లాస్టిక్ సంచులను కొనుగోలుదారులకు ఇవ్వాలంటే భయపడేవారు. ప్లాస్టిక్ వినియోగంపై ఓ ఉద్యమం చేశారు. ఉద్యమం అటకెక్కింది. పాల్వంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోయింది. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై మునుపటి మాదిరిగా యుద్ధం చేస్తే గానీ వినియోగం తగ్గదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

**- ప్లాస్టిక్ తో అనర్థాలు...**

ప్లాస్టిక్ వలన పర్యావరణం, ఆరోగ్యం, వన్య ప్రాణులకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. దీని వలన డ్రైనేజీ వ్యవస్థలు మూసుకుపోతాయి.భూగర్భ జలాలు కలుషితమవుతాయి. పర్యావరణంలో కలిసి చివరకు సముద్ర జీవులకు కూడా హానీ కలుగుతుంది. ఇది భూమిలో కలిసిపఉఓకుండా వేల సంవత్సరాలు ఉంటుంది. దీనితో చెట్లు బలంగా పెరగకుండా అడ్డుకొంటుంది. పంటల దిగుబడి తగ్గుతుంది. రైతులు తీవ్రంగా నష్టపోతారు. డ్రైనేజీలలో అడ్డంగా ఉండటంతో మురికి నీరు నిల్వ ఉంటుంది. దోమలకు ఆవాసాలుగా మారుతుంది. దోమల భారిన



పడిన మనుషులు పలు రోగాల భారిన పడుతూ ఆసుపత్రిలో వేలు, లక్షలు తగలేసుకొని ఆర్థికంగా నష్టపోతారు.కుటుంబాలు వీధిన పడతాయి. ఆసుపత్రులలో బిల్లు కట్టే స్థోమత లేని పేద వర్గాలు తమ ప్రాణాలు పోగొట్టుకొంటున్నారు. ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మిళితమైనది. దీనితో అనేక వస్తువులను తయారు చేస్తున్నారు. చూడగానే కొనుగోలు చేయాలనిపించే రంగు రంగులతో అందంగా ఉంటాయి. చాలా ఖరీదు తక్కువగా ఉండటంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది.స్వతహాగా ప్లాస్టిక్ విషపూరితం కాదని తెలుస్తోంది. వాటి వ్యర్థ పథార్థాలతో పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. ప్లాస్టిక్ సంచులలో వేడి వేడి పధార్థాలు వేసి ప్యాక్ చేయటంతో వాటిలో ఉండే విషపూరితమైన పధార్థాలు ఆహార పధార్థాలలో కలిసిపోయి విషతుల్యం అవుతాయి. వీటిని తీసుకొన్న జీవ రాశులు రోగాలు భారిన పడి మృత్తువాతకు గురి అవుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ అధికార యంత్రాంగానికి సవాల్‌గా మారుతోంది. కావునా అధికారులు మేల్కొని ప్లాస్టిక్‌పై, దాని వలన కలిగే నష్టాలపై విరివిరిగా ప్రచారం చేయాలంటున్నారు. స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, వ్యాపార వర్గాలతో ప్రత్యేక కమిటీలు వేసి బాద్యత అప్పంచాలని పలువురు సూచిస్తున్నారు. దానికి సమాజంలోని ప్రతీ ఒక్కరు బాద్యత తీసుకోవాలి. గుడ్డ సంచుల వాడకాన్ని అందుబాటులోకి తీసుకురావాలి.

**మట్టికి మానవుడు దూరం అవుతున్నాడు : గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు**



మట్టికి దూరం అవుతున్నారని దీనితోనే మానవ మనుగడకు ప్రమాదం ఏర్పాడిందని ప్లాస్టిక్ వాడకం ఎంతో ప్రమాదకరమైనదని గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్ ఆందోళన వ్యక్తం చేశారు. దాని మాయలో పడి ఎందరో రోగాల భారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరికి ప్లాస్టిక్ వాడకంపై మార్పు రావాలి. ప్లాస్టిక్‌తో పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని పంటల దిగుబడి తగ్గుతుందన్నారు. దీనితో రైతాంగం ఆర్థికంగా నష్టపోతారని చెప్పారు. అధికారులు స్పంధించి ప్లాస్టిక్ వినియోగం పై ఓ యుద్ధంలా, అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకొని రావాలని కోరారు. ప్రస్తుతం మన రక్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలు చేరాయని తెలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్లాస్టిక్ వినియోగం బాగా పెరిగింది : రచ్చ శ్రీనివాస్ అల్లూరి సెంటర్**




ప్లాస్టిక్ వినియోగం లేని రోజు లేకుండా జరిగిపోతున్నదని అల్లూరి సెంటర్‌కు చెందిన రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఒకప్పుడు మట్టి కుండలు, స్టీలు రాగి, ఇత్తడి బిందెలలో నీరు నిలువ చేసి తాగేవాళ్ళమని అన్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్ క్యాన్‌లలో నీటిని తాగుతున్నామని వాపోయారు. అవగాహన ఉన్నా ఆచరించకుండా ఇష్టారీతిని అలవాట్లతో ప్రాణాల మీదికి తెచ్చుకొంటున్నామని అన్నారు. ప్రభుత్వం రీసైక్లింగ్‌కు అవకాశం ఉన్న ప్లాస్టిక్ సంచుల తయారీకి అనుమతులు ఇవ్వాలి, లేదంటే పూర్తిగా బ్యాన్ చేయాలని కోరారు.

---

## రైతాంగం సేంద్రియ వ్యవసాయం బాట పట్టాలి : ఎమ్మెల్యే జారే

**ప్రజాపక్షం/దమ్మపేట:** రైతాంగం సేంద్రీయ వ్యవసాయం బాట పట్టాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనం దమ్మపేట మండలం అప్పారావుపేట గ్రామ సమీపంలో ఆదివారం జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ పామాయిల్ సాగు రైతులకు బంగారు బాటగా నిలుస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే పంటగా పామాయిల్ ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో రైతులు కొత్త పద్ధతులు నేర్చుకుంటే మరింత అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ పద్ధతులను అనుసరించడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్ క్రషింగ్ సాధించినందుకు ఆయిల్ ఫెడ్ అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ రైతులతో ముఖాముఖి చర్చించి, వారి అనుభవాలను, ఆయిల్ ఫెడ్ ఉద్యోగుల సమస్యలను తెలుసుకున్నారు. తెలంగాణ దేశానికే ఆయిల్ ఫామ్ హబ్‌



గా మారనున్నదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పామాయిల్ సాగులో అధిక దిగుబడుల కోసం రైతులకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఆలపాటి ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

## మానవతా దృక్పథంతో సామాజిక సేవ



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరులోని సుందరయ్య నగర్‌కు చెందిన కే. వెంకటరాజు పది సంవత్సరాలుగా పెరాలసిస్ వ్యాధి కారణంగా మంచానికే పరిమితమై ఉన్నారు. ఆయన అవసరాల నిమిత్తం భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అలవాల సబిత, బిట్ర సూర్యుడు, శ్వేత సహకారంతో బాధితుడికి అవసరమైన వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా బాధ్యతతో ముందడుగు వేసిన ఎం. లింగబాబు (హనరబుల్ ప్రెసిడెంట్), ఎం.డి. అమీనుద్దీన్ (ప్రెసిడెంట్), శోభన్ సర్, లీలా, సబిత, లియాకత్, సురేష్, వెంకన్న, ఇతర సభ్యులు పాల్గొన్నారు. భరోసా సభ్యులు చేస్తున్న ఇలాంటి సామాజిక బాధ్యతతో కూడిన సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గం చూపిస్తాయి. ప్రతి ఒక్కరూ మానవతా విలువలను ప్రోత్సహించాలి అని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. సంస్థ గురించి భరోసా వెల్ఫేర్ సొసైటీ అనేది స్థానికంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సామాజిక సేవా సంఘం అన్నారు. రక్తదానం, ఉపాధి, ఆరోగ్య సహాయం, ఆపద్భాందవ సేవల్లో ప్రజలకు వనరులు అందించడం ఈ సంస్థ ప్రధాన ధ్యేయం అన్నారు.

## చర్చిని ధ్వంసం చేయడం దుర్మార్గం

**-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



**ప్రజాపక్షం/బోనకల్:** మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ శివారులోని ఉన్న చర్చిని, శిలువను ధ్వంసం చేయడం దుర్మార్గమైనదని, దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదివారం ధ్వంసమైన చర్చి, శిలువను ఆయన పరిశీలించారు. పాస్టర్ కొత్తపల్లి రాంబాబును వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చి, సంఘాన్ని ఏర్పాటు చేసుకొని గత నాలుగేళ్లగా ప్రార్ధనలు నిర్వహించుకునే ప్రార్థన మందిరాన్ని ధ్వంసం చేయడం మానవత్వాన్ని ధ్వంసం చేయడమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆ చర్చికి సమీపంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంతో గోవిందాపురం(ఎల్) గ్రామ భూములు ధరలు ఒక్కసారిగా గణనీయంగా పెరిగాయని, దీంతో రియల్టర్ల కళ్లు ఈ భూములపై పడ్డాయని తెలిపారు. చర్చిని ధ్వంసం చేసింది రియల్టర్ల పనా? లేక మరొకరా అనేది పోలీసు అధికారులు తక్షణమే నిగ్గు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చినటువంటి మతస్వేచ్ఛ హక్కుకు భంగం వాటిల్లిందని, ఏసుప్రభువు ప్రార్థన మందిరాన్ని ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

---

## ఓట్ చోరీ చేసింది కాంగ్రెస్ పార్టీయే..

**బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల వీరంరాజు**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఓట్ చోరీ జరిగింది కాంగ్రెస్ పార్టీలోనేనని బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ల వీరంరాజు అన్నారు. గత కొన్ని రోజులుగా సత్తుపల్లిలో ఓట్ చోర్ అనే కార్యక్రమం పై సంతకాల సేకరణ జరిగిందని దీనిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భాజాపా కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల వీరంరాజు మాట్లాడుతూ గతంలో గాంధీ వారసత్వాన్ని చోరీ చేసింది ఎవరని, అప్పటి నుండి ఇప్పటివరకు కుటుంబ పాలన కుటుంబ ఆధీనంలోనే మీ కాంగ్రెస్ పార్టీ నడుస్తుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కి 15ఓట్లు రాగా ప్రధానమంత్రి అవ్వాల్సి ఉంటే, ఒక్క ఓటు కూడా రాని నెహ్రూని ప్రధాని చేశారని దీనినే ఓటు చోరీ అంటారన్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం కూలిపోతుందని ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రధాని హోదాలో ప్రజాస్వామ్యాన్ని కూలదోశారని, మరి అప్పుడు ఓటు చోరీ జరగలేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో అధికారం చేపట్టిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఓటుకు నోటు కేసులో ఉన్నారని, దీని ఏమంటారన్నారు. అది ఓటు చేరు కాదా అని ప్రశ్నించారు. అధికారం కోసం, పదవుల కోసం పార్టీలు మారుతూ గెలుస్తూ వస్తూ అధికారం అనుభవించే వారు గెలిస్తే ప్రజాస్వామ్యం గెలిచినట్టు, బిజెపి గెలిస్తే ప్రజాస్వామ్యం ఓడినట్లు గా మాట్లాడుతున్నారని , వీరి వ్యవహార శైలి ఆడలేక బోడి మల్లన్న అనేలా ఉందని విమర్శించారు. అనంతరం భాజపాపట్టణ అధ్యక్షుడు భానోత్ విజయ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ, కార్యదర్శి జోన్ బోయిన కార్తీక్, మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పర్సా రాంబాబు, తెనాలి అశోక్ ,సాయి, మన్నెని నరసింహమూర్తి, వంశీ,మెరుగు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.